


# నల్లగొండ సత్యనిష్ఠ

నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి భువనగిరి

31 శుక్రవారం జులై 2026 పేజీలు: 3


## ఆదివాసీల హక్కుల పరి రక్షణ
## జిఒ నెంబర్ 3 1/70చట్టాన్ని వెంటనే అమలు చేయాలి



**విఆర్ పురం-సత్యనిష్ఠ**

పోలవరం జిల్లా ప్రభుత్వం ఆలస్యం చేయకుండా జిఒ నెంబర్ 3.1/70.చట్టాన్ని వెంటనే స్పష్టమైన ప్రకటన చేయాలని ఆదివాసీ నాయకులు పిట్ట రామారావు కొట్టం జయరాజు డిమాండ్ చేశారు చిన్న మట్ట పల్లి గ్రామ పంచాయతీ చింత రేగు పల్లి గ్రామంలో గురువారం నాడు విలేకర్ల సమావేశంలో మాట్లడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చి రెండేళ్ల దాటినా జిఒ నెంబర్ 3 చట్ట బద్ధతకు నేటికీ చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే జిఒ నెంబర్ 3.1/70 యాక్ట్ చట్టం పటిష్టంగా అమలు చేయాలని కోరారు ప్రభుత్వం జిఒ నెంబర్ 3 పునరుద్ధరణపై ఇచ్చిన హామీని వెంటనే అమలు చేసి ఆ తర్వాతనే డిఎస్సీ నోటిఫికేషన్ ప్రకటించాలని లేని పక్షంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన మూల్యం చెలించాల్సి ఉంటుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు పాల్గొన్నారు

## రైతులకు అవగాహన కల్పిస్తున్న ఎమ్మెల్యే పద్మావతి, జిల్లా కలెక్టర్ తేజస్, ఎస్పీ నరసింహ

**హుజూర్ నగర్ (సత్యనిష్ట జిల్లా ప్రతినిధి గౌస్):** వ్యవసాయానికి ప్రాణాధారమైన లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల నిర్వహణ, భద్రతతో పాటు ట్రాన్స్‌ఫార్మర్లు, మోటార్ల దొంగతనాల నివారణే ధ్యేయంగా సూర్యాపేట జిల్లా పోలీసు యంత్రాంగం ముందడుగు వేసింది. హుజూర్ నగర్, కోదాడ నియోజకవర్గాల పరిధిలోని రైతులు, ఇరిగేషన్, విద్యుత్, వ్యవసాయ అధికారులతో కలిసి హుజూర్ నగర్ పోలీసుల ఆధ్వర్యంలో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా ఎస్పీ నరసింహ, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. రైతు కమిటీలు వేసి పర్యవేక్షించాలి కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కోట్ల రూపాయల వ్యయంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన లిఫ్ట్ ఇరిగేషన్లలో ట్రాన్స్‌ఫార్మర్లు, మోటార్లు, వైర్లు, ఆయిల్ దొంగతనానికి గురైతే చివరకు తీవ్రంగా నష్టపోయేది రైతాంగమేనని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆవేదన వ్యక్తం చేశారు. దొంగతనాలు జరిగాక పోలీసులు ఇతర రాష్ట్రాలకు వెళ్లి నిందితులను పట్టుకొని సొత్తు రికవరీ చేస్తున్నారని, అయితే దొంగతనాలు జరగకుండా ముందస్తుగా అడ్డుకోవడమే ముఖ్యమని స్పష్టం చేశారు.సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, ప్రతి లిఫ్ట్ పరిధిలో రైతులు సహకార సొసైటీలు, కమిటీలుగా ఏర్పడి నిరంతరం పర్యవేక్షించుకోవాలని సూచించారు. రైతుల కమిటీల ఏర్పాటు అంశాన్ని ప్రభుత్వం, ఇరిగేషన్ మంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. లిఫ్టుల వద్ద తప్పనిసరిగా సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఎల్ నినో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశమున్నందున, రైతులు నీటిని ఆదా చేస్తూ తక్కువ నీటితో పండే పంటలను సాగు చేయడానికి ప్రాధాన్యం ఇవ్వాలని పిలుపునిచ్చారు.




**రైతులకు పోలీసుల అండ పెట్రోలింగ్ ముమ్మరం ఎస్పీ నరసింహ**

దేశానికి వెన్నుముక అయిన రైతన్నలకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఎస్పీ నరసింహ స్పష్టం చేశారు. నివాస ప్రాంతాలకు దూరంగా ఉన్న లిఫ్ట్ పథకాలనే లక్ష్యంగా చేసుకుని దొంగలు వైర్లు, ఆయిల్, ట్రాన్స్‌ఫార్మర్లు ఎత్తుకెళ్తున్నారని తెలిపారు. రైతుల మధ్య ఐకమత్యం, సామాజిక బాధ్యత పెరిగినప్పుడే దొంగతనాలకు చెక్ పెట్టవచ్చన్నారు. పోలీసు శాఖ తరఫున లిఫ్టుల వద్ద పాయింట్ బుక్స్ ఏర్పాటు చేసి, నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తామని ఎస్పీ హామీ ఇచ్చారు. దొంగతనాల నిర్మూలనలో రైతులు కూడా పోలీసులకు సహకరించాలని కోరారు.

**లిఫ్టులను సొంత ఆస్తిగా భావించాలి: ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి**

ప్రభుత్వం రైతుల సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధి కోసం ఏర్పాటు చేస్తున్న లిఫ్ట్ ఇరిగేషన్లను రైతులు తమ సొంత ఆస్తిగా భావించి రక్షించుకోవాలని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి కోరారు. లిఫ్టులలో దొంగతనాలు జరిగితే సాగునీరు అందక రైతులే నష్టపోతారని అన్నారు. వ్యవసాయ రంగానికి నిరంతర నీరందించేందుకు ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అనుక్షణం కృషి చేస్తున్నారని తెలిపారు. రైతుల ప్రయోజనాల కోసం, దొంగతనాల నివారణే ధ్యేయంగా ఇన్ని శాఖలను ఒకే వేదికపైకి తెచ్చి భారీ అవగాహన సదస్సు నిర్వహించిన జిల్లా పోలీసు యంత్రాంగాన్ని, ఎస్పీ నరసింహను ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి సూర్యనారాయణ, ఇరిగేషన్ సిఇ నాగభూషణం, విద్యుత్ డిఇ రామ్మోహన్ రెడ్డి, డీఎస్పీ శ్రీనివాస్, తహసిల్దార్ కవిత ఇరిగేషన్, వ్యవసాయ శాఖల అధికారులు, హుజూర్ నగర్, కోదాడ నియోజకవర్గాల పోలీసు అధికారులు, ప్రజాప్రతినిధులు, రెండు నియోజకవర్గాల పరిధిలోని రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కుమ్మరి సంఘం జిల్లా కో - కన్వీనర్ గా, రామారావు ఎన్నిక



**కోదాడ - జులై 30, (సత్యనిష్ఠ),** తెలంగాణ కుమ్మరి సంఘం జిల్లా కో- కన్వీనర్ గా బాడిస రామారావును ఎంపిక చేసినట్లు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏడు కొండల వెంకటేష్ , రాష్ట్ర కార్యదర్శి మల్కాజిగిరి దయా నంద్ ఆధ్వర్యంలో జరిగింది. జిల్లా కేంద్రం లోని కుమ్మరి సంఘం కార్యాలయంలో సమావేశం నిర్వహించాగా. అనంతరం నూతన జిల్లా అడక్ కమిటీ సభ్యులను ఎన్ను కున్నారు. జిల్లా అడక్ కమిటీ కన్వీనర్ సలిగంటి శ్రీనివాస్, కో కన్వీనర్ గా బి, రామారావు లను ఎన్ను కున్నారని వారు తెలిపారు. ఈ సందర్భంగా కో కన్వీనర్ రామారావు మాట్లాడు తూ కుమ్మరి కులస్తులను బీసీ బి, జాబితాల నుండి బీసీ ఏ జాబితాలకు మార్చాలని ప్రభుత్వాన్ని కోరారు. అదే విధంగా కుమ్మరి కులస్తుల సమస్యలను రాష్ట్ర నాయకుల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని, అంతరించి పోతున్న కుమ్మర వృత్తిని పరి రక్షించేందుకు నా వంతు కృషి చేస్తానని వారన్నారు నా ఎన్నిక కు సహకరించిన రాష్ట్ర నాయ కులకు జిల్లా నాయకుల కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## జైల్ బరో కార్యక్రమాన్ని విజయవంతం చేయండి




**ప్రజా సంఘాల పిలుపు**

**కోదాడ - జులై 30, (సత్యనిష్ట),** క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తి తో, ఆగస్టు 10న రాష్ట్ర వ్యాప్తంగా జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కోటగిరి వెంకటనారాయణ, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వర రావు పిలుపునిచ్చారు. స్థానిక కోదాడ పట్టణంలో ఆగస్టు 10 న జరుగు జైలు బరో కార్యక్రమం కరపత్రాల ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పోరేట్ శక్తు లకు అనుకూలంగా కార్మిక చట్టా లను తయారు చేసి మరో పక్క కార్మిక వ్యతిరేక విధానాల చట్టా లను కొన సాగిస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతో మంది పోరాట యోధుల ప్రాణ త్యాగాలతో సాధించుకున్న దేశ స్వతంత్రాన్ని విదేశీ సంస్థలకు తాకట్టు పెడుతున్నారని నాడు బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్వాతంత్రం కోసం సాగిన క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కార్పొరేట్ పెట్టుబడిదారులకు, మతోన్మాదులకు వ్యతిరేకంగా నేడు కార్మికులు రైతులు వ్యవ సాయ కూలీలు ప్రజలు ప్రజా తంత్ర వాదులు పోరాటం చేస్తూ క్విట్ ఇండియా స్ఫూర్తి తో దేశాన్ని కాపాడు కోవాలని, అందు కోసం దేశ వ్యాప్తంగా ఆగస్టు 10న రాష్ట్ర వ్యాప్తంగా జైల్ బరో కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని వారు అన్నారు. కేంద్ర ప్రభుత్వం రోజు వారి పని దినాన్ని 8 గంటల నుండి 12 గంటల వరకు పెంచేందుకు యాజమాన్యాలకు పూర్తి స్వేచ్ఛ నిచ్చారని సమ్మె హక్కు కాలరాస్తూ ఆంక్షలు విధిస్తున్నారని కార్మిక సంఘాల గుర్తింపు రిజిస్ట్రేషన్ లను తీసి వేస్తున్నారని వారు అన్నారు. 300 మంది లోపు పని చేసే కంపెనీలలో కార్మికులను ఎప్పుడైనా నోటీసు లేకుండా తొలగించేందుకు హైర్ ఒ ఫైర్ విధానాన్ని తెచ్చారని దానితో పాటు నాలుగు లేబర్ కోడ్లను తీసుకు వచ్చి కార్మికులను తీవ్ర ఇబ్బందులు గురి చేస్తున్నారని వీటన్నిటికీ వ్యతిరేకంగా 10న జరిగే జైలు బరో కార్యక్రమాన్నికి కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు తరలిరావాలని వారన్నారు. ఈ యొక్క కార్య క్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం ముత్యాలు వి రాముడు, వీరయ్య , చంద్రయ్య , బాబు, మధు, వెంకన్న, సైదులు, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# అకారణంగా ఎలాంటి విచారణ లేకుండా మలక్‌పేట సీఐ కుంభం నరసింహ గౌడ్‌ను సస్పెండ్ చేయడం సరికాదు

- బీసీ అధికారిని బలిపశువును చేస్తారా ?
- బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్



నల్లగొండ/ హైదరాబాద్ -జూలై 30( సత్యనిష్ఠ)

మలక్‌పేట సీఐ కుంభం నరసింహ గౌడ్‌ను ఎలాంటి సమగ్ర విచారణ నిర్వహించకుండా కేవలం ఒక నేర చరిత్ర కలిగిన మహిళ అడ్వకేట్ పైన ఇట్టి CI గారు గతంలో సుల్తాన్ బజార్,గా లో ఒక హోటల్ యజమాని ఫిర్యాదు మేరకు ఆమెపై కేసు నమోదు చేసినందున,అట్టి కక్షతో ఆ కిలాడి లేడీ ఇచ్చిన ఆరోపణల ఆధారంగా సస్పెండ్ చేయడం సరికాదని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ మహిళా కానిస్టేబుల్ ను వేధించినట్లు తప్పుడు వార్త వివిధ మీడియాలో రావడం చాలా బాధాకరం. గతంలో ఇదే కిలాడి మహిళ అడ్వకేట్ యాభైకి పైగా ఇలాంటి ఆరోపణలతోనే వివిధ పోలీస్ స్టేషన్లలో వివిధ వ్యక్తులు మరియు అధికారులను ఇబ్బందులకు మరియు బ్లాక్ మెయిల్ కు గురిచేసిందనే ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. ఒక కేసులో ఇదే కిలాడి మహిళ పై అబిడ్స్ పోలీసులు కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్ కు పంపిస్తే 17 రోజులు జైలు జీవితం గడిపి బెయిలు పై వచ్చి, మళ్ళీ ఇదే దందా కొనసాగిస్తూ ఉందన్నారు. అలాంటి పరిస్థితుల్లో ఆరోపణలలోని నిజానిజాలను పూర్తిస్థాయిలో విచారించకుండా ఏకపక్షంగా చర్యలు తీసుకోవడం న్యాయసమ్మతం కాదన్నారు. హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు అందిన తర్వాత సంబంధిత అంశంపై సమగ్ర విచారణ జరిపి,వాస్తవాలను నిర్ధారించిన అనంతరమే నిర్ణయం తీసుకోవాల్సి ఉండేదని అన్నారు. విచారణకు ముందే సస్పెన్షన్ విధించడం బాధాకరమైన విషయమని పేర్కొన్నారు. నిజానిజాలను వెలికితీసేలా నిష్పాక్షిక విచారణ నిర్వహించి, న్యాయబద్ధమైన నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వం, పోలీసు ఉన్నతాధికారులను జాజుల లింగం గౌడ్ కోరారు.

# కోర్టు కాంప్లెక్స్ నిర్మాణానికి నిధుల మంజూరుకు కృషి

- కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

కోదాడ - జూలై 30, (సత్యనిష్ఠ) అదనపు జిల్లా కోర్టు ఏర్పాటు కు సహకరిస్తామని, ?అర్హులైన న్యాయ వాదులకు సంక్షేమ పథకాలు అందిస్తామని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు, ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిసిన కోదాడ బార్ అసోసియేషన్ ప్రతినిధులతో ఆమె మాట్లాడుతూ, కోదాడ పట్టణంలో నిర్మాణంలో ఉన్న నాలుగు కోర్టు కాంప్లెక్స్‌ల భవన నిర్మాణానికి త్వరిత గతిన నిధులు మంజూరు చేయిస్తాని, అలాగే స్థానికంగా అదనపు జిల్లా న్యాయస్థానం (అడిషనల్ డిస్ట్రిక్ట్ కోర్టు) ఏర్పాటుకు కృషి చేస్తానని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి స్పష్టం చేశారు. గురువారం కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి,



ఎగ్జిక్యూటివ్ బాడీ ప్రతి నిధులు ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి మాట్లాడుతూ న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ప్రజలకు సత్వర న్యాయం అందించేందు కు అదనపు జిల్లా కోర్టు ఏర్పాటు అవసరమని, ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసు కెళ్తానన్నారు. అంతే కాకుండా, అర్హులైన న్యాయ వాదుల అందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో బార్ అసోసియేషన్ అధ్యక్షులు చింతకుంట్ల లక్ష్మీ నారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులు గట్ల నరసింహా రావు, ప్రధాన కార్యదర్శి రామిశెట్టి రామకృష్ణ, జాయింట్ సెక్రటరీ జానీ పాషా, ట్రెజరర్ కోదూరు వెంకటేశ్వర రావు, కల్చరల్ సెక్రటరీ గాలి శ్రీనివాస్ నాయుడు, మహిళా ప్రతినిధులు ధనలక్ష్మి, హేమలత, దుర్గ, పెద్దబ్బాయి, శ్రీను, నాగులు పాషా, సీతా రామరాజు, హనుమంత రావు తదితరులు పాల్గొన్నారు.

# ఆగష్టు 22,23,24 తేదీలలో జిఎంపిఎస్ రాష్ట్ర 4వ మహాసభలు

భువనగిరి -జూలై 30 (సత్య నిష్ఠ)

ఆగష్టు 22,23,24 తేదీలలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా చెంగిచెర్లలో జరిగే GMPS రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా గొర్రెల,మేకల పెంపకందార్ల సంఘం జిల్లా అధ్యక్షుడు మద్దెపురం రాజు పిలుపునిచ్చారు.గురువారం +వీరూ జిల్లా కమిటీ సమావేశం వెటర్నరీ మీటింగ్ హాలులో జరిగింది.ఈ సమావేశంలో పాల్గొన్న మద్దెపురం రాజు మాట్లాడుతూ గొర్రెలు,మేకల పెంపకందారులు తరతరాలుగా వృత్తిని చేసుకుంటూ సమాజానికి బలమైన ఆహారాన్నిస్తూ వీరు మాత్రం సామాజికంగా, ఆర్థికంగా,రాజకీయంగా వెనుకబడి ఉన్నారు. గొర్రెల కాపరులను చైతన్యం చేస్తూ వారి హక్కుల కోసం పోరాడటానికి గత 30 సంవత్సరాలుగా గొర్రెలు,మేకల పెంపకందార్ల సంఘం(GMPS) పోరాడి అనేక ఫలితాలను సాధించింది.అందులో భాగంగానే యాదాద్రి జిల్లాలో గొర్ల కాపరులను ఐక్యం చేసి రోడ్ల పైన జీవాలను తెప్పించి రాస్తారోకో చేసి భూస్వాములను పెత్తందారులను ఎదిరించి గొర్రెల,మేకలకు ఉచితంగా మేత మేపుకునే విధంగా జీవోను తీసుకొచ్చిందని అన్నారు. దొడ్డి కొమరయ్య వారసత్వాన్ని పునికి




పుచ్చుకొని నాటి ఉమ్మడి రాష్ట్రంలోనూ నేటి తెలంగాణ రాష్ట్రంలోనూ అనేక ఉద్యమాలు నడుపుతుంది.జీవాలకు మందులు,పశువుల డాక్టర్లను,మేత భూములను,తుమ్మ చెట్లపై హక్కులను, ప్రమాదవశాత్తు చనిపోయిన వారికి ఎక్స్ గ్రేషియో,సబ్సిడీ రుణాలు సాధించాము. భవిష్యత్తులో అనేక ఉద్యమాలు చేసి సాధించాల్సిన అవసరం ఉంది. దానికో సం గొర్రెల కాపర్లు సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు మేము అధికారంలోకి వచ్చిన 100రోజుల్లో నగదు బదిలీతో గొర్రెల పంపిణీ చేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు పూర్తి అవుతున్నా అమలు చేయడం లేదు.ఈ ప్రభుత్వం వెంటనే అమలు చేయక పోతే జిఎంపిఎస్ ఆధ్వర్యంలో ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ నేపథ్యంలోనే జి.ఎం.పిఎస్ రాష్ట్ర 4వ మహాసభలు ఆగష్టు 22,23,24తేదీలలో చెంగిచెర్లలో నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ మహాసభలో గొర్రెల కాపరులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్తు ఉద్యమాలు రూపొందిస్తామని తెలిపారు.ఈ మహాసభలకు గొల్ల, కురుమలు,విద్యావంతులు,మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో GMPS జిల్లా గౌరవ అధ్యక్షులు బండారు నర్సింహ్మ, ప్రధాన కార్యదర్శి దయ్యాల నర్సిహ్మ, ఉపాధ్యక్షులు బుడుమ శ్రీశైలం,సహాయ కార్యదర్శి కొండె శ్రీశైలం,జోగు శ్రీనివాస్, సోషల్ మీడియా బాధ్యులు క్యాసాని నవీన్, జిల్లా కమిటీ సభ్యులు నారి వెంకటేష్, బీమనబోయిన బాలరాజు,బుగ్గ చంద్రమౌళి, గునమోని అయిలయ్య,పాక జహంగీర్, యెల్లంల వెంకటేష్,దేవునూరి బాలయ్య,గజ్జి పాండు, రామ్మల్లయ్య పాల్గొన్నారు.

# జనయేత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నటుడు సోను సూద్ పుట్టినరోజు వేడుకలు

మిర్యాలగూడ-జులై 30( సత్యనిష్ఠ): కరోనా కష్ట సమయంలో నిరుపేద వలస కార్మికులు వాళ్ళ స్వస్థలం కి చేరవేసిన వారధీ సేవ కార్యక్రమలతో సమాజంలో రియల్ హీరో గా యువతకి స్ఫూర్తినిచ్చిన నటులు సోనుసూద్‌కి జనయేత్రి ఫౌండేషన్ కుటుంబ సభ్యుల తరుపున హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ గురువారం సాయంత్రం ఐదు గంటలకు ఆవంతీపురంలోని శ్రీ సాయిగురుదత్తా వృద్దాశ్రమంలో జనయేత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాతృమూర్తులకూ పండ్ల



పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది డా. మునిర్ అహ్మద్ షరీఫ్ మాట్లాడుతూ నిస్వార్థ సేవలు చేస్తూ ఎంతోమంది నిరుపేదల ఆశాజ్యోతి గా సోనుసూద్ గారు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఈరోజు వారి పుట్టినరోజు సందర్భంగా సేవ కార్యక్రమం తో ఆయనకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలపటం జరిగింది ఈ కార్యక్రమం లో జనయేత్రి ఫౌండేషన్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులకు ఘన సన్మానం చేసిన ఎస్పీ

**నలగొండ-జులై 30 (సత్య నిష్ఠ)**

నల్గొండ జిల్లా పోలీసు శాఖలో సుదీర్ఘకాలం పాటు నిబద్ధత, నిజాయితీ, క్రమశిక్షణతో సేవలందించి పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు ఎ.ఎస్.ఐ. ఎన్. ప్రభాకర్, ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ బి. మోహన్‌రావు, హెడ్ కానిస్టేబుల్ ఎం.డి. హిదాయత్ అలీలకు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ శ్రీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందుతున్న అధికారులకు శాలువా కప్పి, జ్ఞాపిక అందజేసి, పుష్పగుచ్ఛాలతో సత్కరించి వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ, పోలీసు ఉద్యోగం




కేవలం వృత్తి మాత్రమే కాకుండా ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణకు అంకితమైన గొప్ప బాధ్యత అని అన్నారు. సుదీర్ఘకాలం పాటు ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ ప్రజలకు సేవలందించిన ఈ అధికారులు యువ పోలీసు సిబ్బందికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. పదవీ విరమణ అనేది ఉద్యోగ జీవితానికి ముగింపు మాత్రమేనని, జీవితంలో కొత్త అధ్యాయానికి నాంది అని పేర్కొన్నారు. ఇకపై కుటుంబ సభ్యులతో ఆనందంగా, ఆరోగ్యంగా జీవిస్తూ సమాజానికి తమ అనుభవాలను పంచుకోవాలని ఆకాంక్షించారు. పోలీసు శాఖతో వారి అనుబంధం ఎప్పటికీ కొనసాగుతుందని, శాఖ తరఫున వారికి అవసరమైన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. పదవీ విరమణ పొందిన అధికారులు తమ సేవా కాలంలో సహకరించిన ఉన్నతాధికారులు, సహచర పోలీసు సిబ్బంది మరియు కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోఅడిషనల్ ఎస్పీ రమేష్, ఏ. ఓ శివ ప్రసాద్, ఆర్.ఐ సంతోష్ ,ఆర్.ఎస్.ఐ జంగయ్య, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు జయరాజు,సిబ్బంది, పదవీ విరమణ పొందిన అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రీ ప్రైమరీలో నియామకాలు వెంటనే చేపట్టాలి

- **తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్, నల్గొండ జిల్లా కమిటీ**

**నలగొండ-జులై 30 (సత్యనిష్ఠ)**

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నల్లగొండ జిల్లా కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఐక్క శ్రీనివాసా చారి, పెరుమాళ్ళ వెంకటేశ్వర్లు పత్రిక ప్రకటన విడుదల చేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి ప్రాథమిక పాఠశాలలో ప్రీ ప్రైమరీ తరగతుల నిర్వహణకు నల్లగొండ జిల్లాలో 2026-27 విద్యా సంవత్సరానికి నూతనంగా ఏర్పాటు చేసిన 124 ప్రీ-ప్రైమరీ పాఠశాలలలో 15 జూన్ 2026 నుండి విద్యార్థుల ప్రవేశ ప్రక్రియ ప్రారంభించబడింది. 124 ప్రీ ప్రైమరీ పాఠశాలలో ఇన్స్ట్రక్టర్ మరియు ఆయాల నియామకాల నోటిఫికేషన్ ఇచ్చి నెలలు గడిచిన నేటి వరకు ఆయా ప్రీ ప్రైమరీ పాఠశాలలలో ఉపాధ్యాయులు మరియు ఆయాల నియామకాలు చేపట్టక పోవడం వలన విద్యార్థుల విద్యాభ్యాసానికి ఇబ్బందిగా మారింది. ఈ పరిస్థితి కారణంగా అనేక మంది తల్లిదండ్రులు తమ పిల్లలను తిరిగి ప్రైవేటు పాఠశాలలో చేర్పిస్తున్నారు. అదేవిధంగా ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులపై ప్రీ ప్రైమరీ తరగతుల నిర్వహణ బాధ్యతలు అదనంగా పడటంతో ఒకటి నుండి ఐదు తరగతుల నిర్వాహణ ఇబ్బందికరంగా మారింది. ఇది ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల విద్యా లక్ష్యాల సాధనకు ప్రతికూలంగా మారే అవకాశం ఉంది. నూతనంగా ఏర్పాటు చేసిన 124 ప్రీ-ప్రైమరీ పాఠశాలలో అవసరమైన ఉపాధ్యాయులు మరియు ఆయాల నియామక ప్రక్రియను తక్షణమే పూర్తి చేసి, విద్యార్థులకు నాణ్యమైన ప్రీ-ప్రైమరి విద్య అందుబాటులో ఉండేలా తగిన చర్చలు తీసుకోవలసిందిగా తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నల్లగొండ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది.

# కరాటే నేర్చుకుని విద్యార్థిని, విద్యార్థులకు ఆకుకూరలు పంపిణీ

- **జనయేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మునీర్**

**మిర్యాలగూడ-- జులై 30( సత్య నిష్ఠ )**

ఆదివారం మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక హౌసింగ్ బోర్డ్ లో సుమన్ షోటో ఖాన్ కరాటే అకాడమీ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం కరాటే ప్రాక్టీస్ చేస్తున్న విద్యార్థినీ విద్యార్థులకు వారి వారి టాలెంట్ ను బట్టి బహుమతులు ఇవ్వడం జరుగుతుంది ఈ ఆదివారం 100 మంది కరాటే విద్యార్థిని విద్యార్థులకు (గోంగూర)ఆకుకూరలు పంపిణీ జరిగింది. ఈ



ఆదివారం నిర్వహించిన కార్యక్రమానికి జనయేత్రి ఫౌండేషన్ వ్యవస్థపకులు డాక్టర్ మునీర్, సుమన్ షోటో ఖాన్ కరాటే అకాడమీ ఆఫ్ ఇండియా చీఫ్ మాస్టర్ బూడిద సైదులు మరియు ఐదో వార్డు కౌన్సిలర్ అరుణ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనయేత్రి వ్యవస్థాపకులు డాక్టర్ మునీర్ మాట్లాడుతూ సమాజంలో మహిళల మీద జరుగుతున్న అనేక సంఘటన దృష్టిలో పెట్టుకొని మిర్యాలగూడ చుట్టుపక్క ప్రాంతాల నుండి ప్రతి ఇంటి నుంచి పాప కానీ బాబు తప్పనిసరిగా కరాటే శిక్షణ తీసుకోవాలి అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సుమన్ షోటో ఖాన్ కరాటే అకాడమీ ఆఫ్ ఇండియా చీఫ్ మాస్టర్ బూడిద సైదులు మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి నేను ఈ మిర్యాలగూడలో కరాటే పునాది ఏసి ఎంతోమంది కరాటే విద్యార్థిని విద్యార్థులకు శిక్షణ ఇచ్చి జాతీయ స్థాయిలో పేరు తెచ్చాను తీసుకొచ్చాను ఇప్పుడు నా స్టూడెంట్ రామకృష్ణ ప్రపంచవ్యాప్తంగా పేరు మారు భోగేలా చేశారు అందుకే నాకు చాలా ఆనందంగా ఉంది ప్రతి ఒక్కరూ కరాటే నేర్చుకోవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఐదో వార్డు కౌన్సిలర్ లావూరి అరుణ సుధాకర్ మాట్లాడుతూ నా ఐదో వార్డు ప్రజలందరూ తమ పిల్లలందరికీ కరాటే శిక్షణ తప్పనిసరిగా నేర్పించాలని మరియు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఇలాంటి రోజు నేను చూడలేదు మొట్టమొదటిసారిగా పిల్లలకు వరల్డ్ వైస్ గా పేరు తీసుకొచ్చిన వ్యక్తి మాస్టర్ రామకృష్ణ నాయక్ అందుకే ప్రతి ఒక్కరు కూడా కరాటే నేర్చుకోవాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో మాస్టర్ బాండవత రామకృష్ణ నాయక్ మాట్లాడుతూ చిన్నప్పటినుంచి నేను ఎంచుకున్న విద్య కరాటే కరాటేని నమ్ముకుంటూ అప్పటినుంచి ఇప్పటిదాకా కొన్ని వందల అవార్డు సాధించి మిర్యాలగూడలోని మొట్టమొదటిసారిగా ఇంత పెద్ద డోజో పెట్టి ప్రతి సండే పిల్లలకు ఫ్రూట్స్ వెజిటేబుల్స్ ఇవ్వడం భారతదేశ చరిత్రలోనే మొట్టమొదటిసారిగా మిర్యాలగూడ గడ్డమీద జరుగుతుంది ప్రతి ఒక్క పేరెంట్స్ మీ మీ పిల్లల్ని సుమన్ షోటో ఖాన్ కరాటే కరాటే అకాడమీలో జాయిన్ చేయగలరని మీ మాస్టర్ రామకృష్ణ నాయక్ కోరుకుంటున్నాను ఈ కార్యక్రమంలో ప్రవళిక అజయ్ కిషోర్ కార్తికేయ తదితరులు పాల్గొన్నారు.